క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ అర్బన్: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి సర్పంచ్ పెండ్యాల తిరుపతి భార్య అరుణ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పరామర్శించారు. ఇక్కడ జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గడ్డం హన్మాండ్లు, పిట్టల వెంకటేశ్, తదితరులున్నారు.

రుద్రవరంలో 'మీకోసం'



మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో వేములవాడ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. టౌన్ సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు బైక్‌లు ఇవ్వవద్దని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. వేములవాడ టౌన్ ట్రాఫిక్ ఎస్సై దిలీప్‌కుమార్, సర్పంచ్ రామ్‌రెడ్డి, ఎంపీటీసీ సువర్ణస్వామి ఉన్నారు.

'చర్యలు తీసుకోవాలి'

గంభీరావుపేట(సిరిసిల్ల): సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లో దళితులపై కులవివక్ష చూపిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. ఎస్సీలకు సెలూన్ దుకాణంలో కటింగ్ చేయమని, చెట్టు కిందనే చేస్తామని కుల వివక్ష చూపిన వారిని శిక్షించాలన్నారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న వారిని అరెస్టు చేయాలన్నారు.

బోరు పనులు ప్రారంభం



బోరుపనులు ప్రారంభిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని గోపాల్‌రావుపల్లెలో యాదవ సంఘ భవనం వద్ద జెడ్పీటీసీ నిధులు రూ. లక్షతో బోరు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూతురి పద్మ, ఎంపీటీసీ ములిగె దుర్గాప్రసాద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాం లింగారెడ్డి, మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి రాంరెడ్డి, వార్డు సభ్యురాలు కవిత, యాదవ సంఘం నాయకులు మీరాల శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి వాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



పనులను ప్రారంభిస్తున్న సెస్ డైరెక్టర్ నారాయణరావు

గంభీరావుపేట: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నామని సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు అన్నారు. మండలంలోని ముస్తఫానగర్‌లో వ్యవసాయ పొలాల్లో కొత్తగా విద్యుత్‌లైన్లు, స్తంభాల ఏర్పాటు పనులను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగారావు, ఎంపీటీసీ బాలమణి, మండల వార్డుసభ్యుల ఫోరం కన్వీనర్ బండ రమేశ్, నాయకులు దయాకర్ రావు, లింగంయాదవ్, మల్లేశం, వెంకటి, కృష్ణమూర్తి, గణేశ్, శివయ్య పాల్గొన్నారు.

అన్నదానం


సిరిసిల్ల: సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం అన్నదానం చేశారు. ఆలయం వద్ద సత్యనారాయణ వ్రతం నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైకల్యాన్ని ఎదిరించి..

సిరిసిల్లఅర్బన్: సంకల్పం ఉంటే సాధించలేనిదంటూ ఏమీ లేదని నిరూపిస్తున్నారు పలువురు దివ్యాంగులు. పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్నా ఆత్మవిశ్వాసం, కృషి పట్టుదలతో తాము అనుకున్న రంగాల్లో ముందుకుసాగుతున్నారు. పుట్టుక నుంచి విధి వంచితులే అయినా బాధపడలేదు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్తూ జీవనపోరాటం సాగిస్తున్నారు. ఒకరికి భారం కాకుండా, ఇతరులపై ఆధారపడకుండా తమ తో చిన చిరు వ్యాపారాలు చేస్తున్నారు. తమకున్న నైపుణ్యాలతో రాణిస్తూ, తమ కుటుంబాలను పోషిస్తూ అండగా నిలుస్తున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా అధైర్యపడకుండా, సాయంకోసం ఎదురుచూడకుండా వారు జీవిస్తున్నారు. పట్టణంలోని పలువురు దివ్యాంగులపై కథనం..

- ఆత్మస్థైర్యంతో ముందుకు
- పలు రంగాల్లో రాణింపు
- ఆదర్శంగా నిలుస్తున్న పలువురు దివ్యాంగులు

సండే స్పెషల్



పట్టణానికి చెందిన ఎల్. వెంకటేశ్వర్లు లారీ మెకానిక్ సర్వీస్‌ను నడిపిస్తూ ఉండేవాడు. 2009లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలును తొలగించారు. కొన్ని రోజులు పాటు ఇంటివద్దే ఉన్నాడు. తర్వాత తనకు వచ్చిన మెకానిక్ వృత్తిని వదులుకోలేదు. కుటుంబ పోషణ నిమిత్తం లారీ మెకానిక్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి పనులు ప్రారంభించాడు. ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివిపిస్తున్నాడు. మరో ఇద్దరికి పనికల్పిస్తూ తానూ జీవనోపాధి పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



రాజీవ్‌నగర్‌కు చెందిన మామిడాల నరేశ్‌కు చిన్నప్పటి నుంచే అంగవైకల్యం ఉంది. సరిగా నడవలేడు. డిగ్రీ వరకు చదువుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం సిద్ధమవుతూనే సిరిసిల్ల మార్కెట్‌లో సొంతంగా చిన్న దుకాణం ఏర్పాటు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆత్మస్థైర్యంతో ఓవైపు వ్యాపారం చేస్తూనే, మరో వైపు ఉద్యోగ నోటిఫికేషన్లకు సిద్ధమవుతున్నాడు. తోటి దివ్యాంగుల హక్కుల కోసం పోరాటాలు చేయడమే గాక వారికి తన సంఘం నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నాడు.



సిరిసిల పట్టణంలోని బీవైనగర్‌కు చెందిన యెల్లె హరిప్రసాద్ పుట్టుకతో పోలియోతో జన్మించాడు. ఎడమకాలు సరిగా లేదు. అయినా బాధపడలేదు. టైలరింగ్ నేర్చుకొని గత 20 సంవత్సరాల నుంచి అదే వృత్తిని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూతురు, కుమారుడిని ఉన్నత చదువులు చదివిస్తున్నాడు. ఆత్మవిశ్వాసం కోల్పోకుండా స్వయం కృషితో ముందుకెళ్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి
- ఘనంగా వైఎస్సార్ జయంతి
- చిత్రపటానికి నివాళి అర్పించిన నాయకులు



ఎల్లారెడ్డిపేటలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చందుర్తిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోయినపల్లిలో..



తంగళ్లపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



కోనరావుపేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గంభీరావుపేటలో చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: దివంగత నేత, మాజీ సీఎం వైఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలి చిన వ్యక్తి వైఎస్‌ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు బాబు, తిరుపతి గౌడ్, లక్ష్మీ నరసయ్య, కిషన్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

చందుర్తి : మాజీ సీఎం వైఎస్సార్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శులు గొట్టె ప్రభాకర్, ఇందూరి మధు, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, చంద్రం, ప్రసాద్, వెంకన్న, అంజయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ..

ఇల్లంతకుంట: వైఎస్సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలపోచయ్య, రమేశ్, సంతోష్, జమాల్, తదితరులున్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి : బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండలకాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మిపతి, నాయకులు బోయిని ఎల్లేశ్, నాగుల వంశీ, బాబు, ఏనుగుల ప్రశాంత్, నక్క శ్రీకాంత్ తదితరులున్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

తంగళ్లపల్లి: మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజన్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండెపల్లి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, నర్సింగం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, చుక్క రా జశేఖర్, మునిగెల రాజు, రాజన్న స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సదానందం పాల్గొన్నారు.

కోనరావుపేటలో..

కోనరావుపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కేక్ కట్‌చేశారు. జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, నాయకులు లింబయ్య, నిత్యానందం, శంకర్, నాగరాజు, వినయ్, కిషన్, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర రాములు, మహేశ్‌రెడ్డి, సత్యంగౌడ్, దీటి నర్సింలు, మధు, రాకేశ్, బాలయ్య, రాజిరెడ్డి, కుమార్, మహేందర్, ప్రశాంత్, నర్సయ్య, కొండయ్య పాల్గొన్నారు.

గంభీరావుపేట..

గంభీరావుపేట : మాజీ సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు హమీద్, నాయకులు ప్రభాకర్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కే.కే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే. మహేందర్ రెడ్డి కోరారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ ఉద్యమకారు చలో హైదరబాద్' పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాధనలో సుమారు 1200 మంది ఉద్యమకారులు ఆత్మత్యాగాలు చేశారన్నారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారుల బోర్డు ఏర్పాటును తమ మేనిఫెస్టోలో ప్రకటించాలన్నారు. నాయకులు పరీదులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ రెడ్డి, బత్తుల చంద్రమౌళి, నగేశ్, మోబిన్, ప్రభాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీ ఎన్నిక వాయిదా

ముస్తాబాద్: మండలంలోని అన్నిగ్రామాల్లో బూత్ కమిటీలను నియమిస్తుండగా ముస్తాబాద్ పట్టణంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ నియామకానికి శనివారం సమావేశం నిర్వహించారు. పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సీనియర్ నాయకులు గైర్హాజరయ్యారు. వీరితో పాటు సర్పంచ్ సుమతి, ఉపసర్పంచ్ రవీందర్‌గౌడ్ సమావేశానికి హాజరుకాలేదు. పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని గైర్హాజరైన నా యకులు పేర్కొంటున్నారని నర్సింహారెడ్డి తె లిపారు. పోతుగల్ ఏఎంసీ నామినెటేడ్ పోస్టును ముస్తాబాద్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారన్నారు. పోతుగల్ ఏ ఎంసీ జనరల్‌కు కేటాయించినందున ముస్తాబాద్ నాయకులకు ఈసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారన్నారు. పలువురు సీనియర్ నాయకుల గైర్హాజరుతో బూత్ కమిటీల నియామకం వాయిదా వేశారు. మళ్లీ సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీలు నియమిస్తామని ఆయన పేర్కొన్నారు.

గంగపుత్రుల సంక్షేమానికి పెద్దపీట

- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ



భూమిపూజ చేస్తున్న జిందం కళ

సిరిసిల్లటౌన్: గంగపుత్రుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ సర్కారు పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శనివారం సిరిసిల్ల గంగపుత్ర మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆమె సన్మానించి మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందించడంతో జిల్లాలో మత్స్య పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు ముదారి లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం లావణ్య, ఉపాధ్యక్షురాలు గడప శారదను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గడప సత్యనారాయణ, కూర శ్రీధర్ తదితరులున్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

సిరిసిల్లఅర్బన్: పట్టణంలోని తొమ్మిదో వార్డు వడ్డెర కాలనీలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం భూమి పూజ చేశారు. పట్టణాభివృద్ధికి పాలకవర్గం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే రూ.20లక్షలతో వార్డులో కమ్యూనిటీ హాల్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వొజ్జల అగ్గిరాములు, డీఈ ప్రసాద్, ఏఈ వెంకటేశ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అలీ, వడ్డెర సంఘం కులసభ్యులు, తదితరులున్నారు.

'మాఫియా రాజ్యమేలుతోంది'



దుమాలలో పార్టీజెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని దుమాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక, లిక్కర్, భూ ఆక్రమణ దందాల్లో మాఫియా జరుగుతోందన్నారు. పోలీస్ యంత్రాంగం ఈ మాఫియాను అరికట్టడం లేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాలు ఇస్తామన్నా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, గ్రామంలో ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు రాలేదన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గంట బుచ్చా గౌడ్, చెన్ని బాబు, రాజేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలరాజ్, మండల బీసీసెల్ అధ్యక్షుడు అనవేని రవి, మండల అధికార ప్రతినిధి మొగుళ్ల మధు, సత్తయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి'



తంగళ్లపల్లిలో జీపీ కార్మికులకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



చందుర్తిలో కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకోగా మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ జే టోని, లింగాల భూపతి, నేరెళ్ల నర్సింగం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

చందుర్తిలో..

చందుర్తి : మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రామస్వామి, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, పార్టీ జిల్లా కార్యదర్శులు ఇందూరి మధు, గొట్టె ప్రభాకర్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జ మల్లేశం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట: మండలంలోని జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకుడు రాజబాబు, మండలశాఖ అధ్యక్షులు అనిల్, నాయకులు కర్రొల్ల రాజు, మధుకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

కోనరావుపేట: మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె మూడోరోజుకు చేరుకోగా సమ్మెకు ప్రకటించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మద్దతు తెలపారు. జీపీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో మూడవ రోజుకు చేరింది. సీఐటీయూ మండల అధ్యక్షుడు జక్కుల మహేందర్ మాట్లాడుతూ..కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్మికులు నర్సయ్య,రాజం, రామదాస్, శ్రీనివాస్, దేవేందర్, భాగ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల కార్మికుల సమ్మెకు ఎంపీటీసీ అరుణ్ కుమార్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు లద్దూరి నర్సయ్య, కార్యదర్శి శేఖర్, నాయకులు సురేశ్, కమల్, శ్రీనివాస్, నగేశ్, రమేశ్, నర్సవ్వ, భూమవ్వ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు తగిన వేతనాలు చెల్లించాలి

వేములవాడ : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం తగిన వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఉద్యమాల గద్దెపై కొనసాగుతున్న కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 19,500 చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నాయకులు దుంద్రపల్లి రవీందర్, సందెల మహేశ్, బిజిగం రాజశేఖర్, కాసంపల్లి బానయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఏనుగుల లింగన్న అన్నారు. మండలకేంద్రంలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. సీఎం కేసీఆర్ స్పందించి జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ నాయకులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

ఒకే మందారపు చెట్టు.. రెండు రకాల పూలు



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మి–అంజాగౌడ్ దంపతుల ఇంటి ఆవరణలో రకరకాల పూల మొక్కలు పెంచుతున్నారు. వారు పెంచుతున్న మందారపు చెట్టుకు ఎరుపు, పసుపు రెండు రంగులతో కూడిన పూలు పూస్తున్నాయి. ఇది తెలిసి గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వింతగా పూలను తిలకిస్తున్నారు.

పరామర్శ

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మీరాజం గౌడ్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పరామర్శించారు. ఆయనవెంట మహేశ్ యాదవ్, రమేశ్, రఘు, తదితరులున్నారు.